## మద్యం బాటిళ్ల పట్టివేత


సీజ్‌చేసిన మద్యంబాటిళ్లతో ఎంపీడీవో, ఏఎస్సై

చింతకాని, నవంబర్ 27 : మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చింతకాని నుంచి అక్రమ మద్యం తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు మార్గమధ్యంలో సెక్టోరియల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ.41,158లు ఉంటుందని, మద్యం బాటిళ్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించామని చెప్పారు. అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు


శివాలయంవద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మధిర, నవంబర్27: కార్తీకపౌర్ణమి పూజలను సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే నదిలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. మున్నేరు సమీపంలో ఉన్న శివాలయం ప్రాంగణంలో వేలాది మంది భక్తులు కార్తీకపౌర్ణమి పూజల్లో పాల్గొని దీపాలు వెలిగించుకుని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.


కారేపల్లి : శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

# గెలిచినా..ఓడినా ప్రజలతోనే ఉన్నా..



రామకృష్ణాపురం దళిత కాలనీలో మాట్లాడుతున్న అభ్యర్థి కమల్‌రాజు, గ్రామంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

- మధిరలో నైతిక విజయం బీఆర్‌ఎస్‌దే..
- ప్రచారంలో లింగాల కమల్‌రాజు

చింతకాని, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినా.....ఓడినా నిత్యం మధిర ప్రజలతోనే ఉన్నానని, భట్టి అగ్రిమెంట్ రాసివ్వడంతో మధిరలో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీదని తేలిపోయిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. రామకృష్ణాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎన్నికలప్పుడు కనిపించే ఎమ్మెల్యే కావాల్నా... నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాల్నా.. అని ఓటర్లను ప్రశ్నించారు. గ్రామంలో డప్పు, కోలాట ప్రదర్శనలతో అభ్యర్థి కమల్‌రాజ్‌కు, నాయకులకు ఘనస్వాగతం పలికారు. బీఆర్ఎస్ గెలుపుతోనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని, మధిర గడ్డపై ఈసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలవడం తథ్యమని, కారు జోరుకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ప్రతిపక్షాలు కొట్టుకుపోవడం ఖాయమని పేర్కొన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ప్రజల ఆశీస్సులు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉండాల్సిన ఆవశ్యకత ప్రస్తుతం నెలకొని ఉన్నదని, కారు గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాని సంక్షేమం... కేసీఆర్ అమలు చేస్తుంటే హామీల పేరిట మీముందుకొచ్చిన వారిని నిలదీయాలన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కురుగుంట్ల రవీందర్‌రెడ్డి, పెంట్యాల పుల్లయ్య, కన్నెబోయిన కుటుంబరావు, అంజయ్య, మంకెన రమేశ్, బొడ్డు వెంకట్రామారావు, బండి రామారావు, శెట్టి సురేశ్, పిన్నెల్లి శ్రీను, కే నిర్మల, గంటా కృష్ణ, పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

# మధిరలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు
- అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి..
- బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

చింతకాని, నవంబర్ 27 : గడచిన తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, రానున్న శాసనసభ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. మత్కేపల్లి నామవరం గ్రామంలో పలు పార్టీల నుంచి 150 కుటుంబాల వారు సోమవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు సార్లు ఓడినా నిత్యం మధిర ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మధిర నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, మధిర పట్టణాన్నిను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో పార్టీని విజయ శిఖరాలకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపై ఉన్నదని, మరీ ముఖ్యంగా మధిరలో అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అభివర్ణించారు. నిరుపేదలకు భరోసా కల్పించడమనే లక్ష్యంతో స్వరాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు. నాయకులు తిరుపతి కొండలరావు, పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్య, చలమయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నామవరంలో పార్టీలో చేరిన వారితో లింగాల కమల్‌రాజు, నాయకులు, కార్యకర్తలు

# బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

బోనకల్లు, నవంబర్ 27: తూటికుంట్ల, గోవిందాపురం-ఎల్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజును గెలిపించాలని కోరుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నమూనా ఈవీఎం బ్యాలెట్‌ను ఓటర్ల వద్దకు తీసుకెళ్లి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వేమూరి ప్రసాద్, సాదినేని వెంకటేశ్వర్లు, కంచర్ల అచ్చయ్య, పాపినేని కృష్ణ, దుంపల సురేందర్, కంచర్ల బాబు, ముత్తారపు వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్ 27: మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు గెలుపు కోరుతూ గ్రామాల్లో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,


తూటికుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బోనకల్లులో ...

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, పురుషోత్తంరాజు, కొండేపాటి సాంబశివరావు, వరప్రసాద్, వెంకయ్య, ప్రవీణ్, వెంకటేశ్వర్‌రావు, కృష్ణ, నాగమల్లేశ్వరరావు, స్టాలిన్, ప్రకాశ్, నాగరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**అన్న గెలుపు కోరుతూ తమ్ముడు ప్రచారం :** మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపు కోరుతూ సోదరుడు రవికుమార్ సోమవారం బనిగండ్లపాడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

చింతకాని, నవంబర్ 27 : సీఎం కేసీఆర్ సార్ చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి కారు గుర్తుకు ఓటేయాలని లింగాల కమల్‌రాజ్ కుమారుడు అభ్యుదయ్ ఓటర్లను


ఎర్రుపాలెంలో ...

కోరారు. నాగులవంచ గ్రామంలో సోమవారం ఇంటింటికీ వెళ్లి ఆయన సోమవారం ఓటర్లను అభ్యర్థించారు. వంకాయలపాటి సత్యనారాయణ, కొల్లి బాబు, అంబటి వెంకటి, పాము యేసు, రాము, సైదులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. లింగాల కమల్‌రాజ్‌ను గెలిపిద్దామని ప్రొద్దుటూరు, జగన్నాథపురం, చింతకాని, నాగిలిగొండ, నాగులవంచ, లచ్చగూడెం, బస్వాపురం, కొదుమూరు తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామశాఖల ఆధ్వర్యంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.


చింతకాని : నాగులవంచలో...